అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 05 ఆగస్టు 2023 పేజీలు : 04

దేశ ఆర్థిక వ్యవస్థకు రైతులు, కౌలు రైతులే ఆయువు పట్టు

- రాష్ట్ర ప్రెస్ అకాడమి ఛైర్మన్ కొమ్మనేని శ్రీనివాసరావు

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 04, ప్రభాతవార్త ప్రతినిధి:

దేశ ఆర్థిక వ్యవస్థకు రైతులు, కౌలు రైతులు ఆయువుపట్టులాంటివారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన వీసి హాలు నందు సిఆర్.మీడియా అకాడమీ, జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో వ్యవసాయ రంగం-సంస్కరణలు అనే అంశంపై రైతులతో చర్చాగోష్ఠి సదస్సుకు ఆయనతోపాటు జిల్లా వ్యవసాయా సలహా మండలి అధ్యక్షులు ఆవుటాల రమణారెడ్డి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, డిఎఓ సుబ్బారావు, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా ఉద్యాన శాఖ డిడి చంద్రశేఖర్, రాష్ట్ర సెరికల్చర్ డైరెక్టర్ డా.సీతారాములు, వ్యవసాయ శాస్త్ర నిపుణులు డా.కృష్ణా, డా.శ్రీనాథ్‌లతో పాటు జిల్లాలో వివిధప్రాంతాల నుండి విచ్చేసిన రైతులు పాల్గొన్నారు. సదస్సు ప్రారంభంలో వ్యవసాయ రంగానికి గల ప్రాధాన్యతను, వ్యవసాయంతో అభివృద్ధిపొందిన పలువురు రైతులతో ముఖా ముఖి చర్చగోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో 62% మంది జనాభా వ్యవసాయ రంగంపైనే ఆధారపడే జీవిస్తున్నారన్నారు. అనంతర జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు మాట్లాడుతూ, జిల్లాలో ప్రస్తుతం సాధారణ విస్తీర్ణం 2.84 లక్షల హెక్టార్లు ఉండగా, ఇప్పటి వరకు 66 వేల హెక్టార్లలో రైతులు వివిధరకాల పంటలు సాగుచేస్తున్నారన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు వేయని రైతులకు ప్రత్యామ్నాయంగా ఉలువ, అలసంద, పెసలు విత్తనాలను ప్రభుత్వం 80% సబ్సిడీతో అందిస్తున్నదన్నారు. ఇందు కొరకు రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పంటలు వేసుకొని రైతులను గుర్తించిన తరువాత జాబితాను సిద్ధం చేసి ఆన్‌లైన్ ప్రక్రియతో "డి"కృషి యాప్ ద్వారా విత్తనాల సరఫరాను త్వరలో చేపట్టనున్నామన్నారు. వ్యవసాయ సలహా మండలా ఛైర్మన్ ఎ.వి.రమణారెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రైతులకు అన్ని విధాల మేలు జరుగుతోందని, వ్యవసాయంపైనే ఆధారపడిన రైతులను ప్రభుత్వం అన్నివిధాల ప్రోత్సహిస్తోందన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంస్కరణలు వ్యవసాయ రంగ అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని, స్వర్గీయ నీలం సంజీవ రెడ్డి, దామోదరం సంజీవయ్య, దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిలు రైతుల కష్టసుఖాలు తెలుసుకొని వ్యవసాయరంగం కోసం నీటిపారుదల రంగానికి పెద్దపీట వేశారని, ఎన్నో ప్రాజెక్టులు పూర్తి చేశారని, వారందరి స్ఫూర్తితో నేడు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రైతుల పట్ల అంతే చిత్తశుద్ధితో పని చేస్తున్నారని కొనియాడారు. నీతిఆయోగ్ నివేదిక ప్రకారం దేశంలో దాదాపు 49% మందికిపైగా వ్యవసాయ రంగంతో ఉపాధి పొందుతున్నట్లు తెలిపారు. ఆర్థిక వ్యవస్థలో దాదాపు 17%కుపైగా రైతులు ఆధారపడుతున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయన్నారు. దేశ జనభా మొత్తం ఆహారం కొరకు రైతులపైనే ఆధారపడి ఉందనేది వాస్తవమని, పంటలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించుటకు సంస్కరణలే శరణ్యమన్నారు. రైతుల ఆదాయిన్న రెట్టింపు మార్గంలోకి తీసుకెళ్ళాలన్నదే ఈ ప్రభుత్వం ధ్యేయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం, సాంఘిక భద్రతలపై వ్యవసాయం మొత్తం బడ్జెట్‌లో 13%కు పెంచిందని, గత ఆర్థిక సంవత్సరం జిడిపి పెరుగుదలలో మన రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానాన్ని సాధించిందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా గత నాలుగేళ్ళలో 52 లక్షల 38 వేల రైతుకుంటుంబాలకు రూ.27 కోట్లు నేరుగా వారి ఖాతాలలోకి జమచేయడం జరిగిందని, 10778 రైతుభరోసా కేంద్రాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు విత్తనాల అమ్మనుండి పంటల కొనుగోలు వరకు సింగిల్ విండో విధానం ద్వారా విస్తృతంగా సేవలు అందుతున్నాయన్నారు. ఆర్‌బికెల సేవలను ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ కేంద్రంలోని నీతి ఆయోగ్‌లు ప్రశంసించాయని, రాష్ట్రంలో 147 వైఎస్ఆర్ వ్యవసాయ పరీక్షా కేంద్రాలు, జిల్లా స్థాయిలో 11 ప్రయోగశాలలు ఏర్పాటుచేసి భూసార పరీక్షల ద్వారా వేయాల్సిన పంటలు, వాడాల్సిన ఎరువులు, పురుగుల మందులు వంటి వాటి పట్ల పొలంబడి ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలియజేశారు. డా.వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా క్రింద 44 లక్షల,55 వేల మంది రైతులు ఖాతాలలోకి 6,872 కోట్లు జమ చేయబడ్డాయనిన్నారు. ఫారంమెకనైజేషన్ చేపట్టి 10,750 కమ్యునిటీ హైరింగ్ కేంద్రాల ద్వారా సన్న, చిన్నకారు రైతులకు హార్వెస్టర్ ఆరబోత యంత్రాలు అందుబాటులోకి తేవడం జరుగిందన్నారు. అంతేకాక ధరల స్థిరీకరణ నిధి తదితర అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదన్నారు.

ఉమ్మడి అనంత నేతలతో చంద్రబాబు బేటీ

- సమిష్టిగా కృషి చేస్తూ అన్ని ఎమ్మెల్యేలు, ఎంపి స్థానాలు గెలుపొందాలి - అక్రమ కేసులకు భయపడవద్దు..

- సాగు నీటి ప్రాజెక్టులపై దృష్టి సారించాలి - ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలి

ఉమ్మడి అనంత నేతలతో చంద్రబాబు

కదిరి, ఆగస్టు 4 ప్రభాతవార్త

ఉమ్మడి అనంత తెలుగుదేశం పార్టీ నేతలతో శుక్రవారం కదిరి నియోజకవర్గంలోని కొక్కంటి క్రాస్లటని సిద్దారెడ్డి ఫంక్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు బేటీ అయ్యారు. ఈ సమావేశంలో వివిధ రకాల అంశాలపై పూర్తి స్థాయిలో చర్చించారు. తాగునీటి ప్రాజెక్టులు, పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యలు, తదితర అంశాలపై చర్చించి నేతలకు దిశ నిర్దేశం చేశారు. వచ్చే ఎన్నికల్లో సమిష్టిగా కృషి చేసి ఉమ్మడి అనంతపురం లోని 14 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలు గెలుపొందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై నిరసన వ్యక్తం చేస్తూ ప్రజలకు అవగాహన కలిగే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ అభివృద్ధికి పాటుపడే విధంగా ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలన్నారు. వైకాపా ప్రభుత్వ అ రాచకాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఎండగట్టాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలుచేసి పరిష్కరించే విధంగా ముందుకెళ్లాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అంతకు ముందు చంద్రబాబు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో మాట్లాడి నియోజకవర్గ పరిస్థితులపై ఆరాతీశారు. కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి శాయా శక్తుల కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లాల అధ్యక్షులు బికె.పార్థసారథి, కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రులు పల్లె రఘునాథరెడ్డి, పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యేలు కందికుంట వెంకట ప్రసాద్, ఈరన్న, శింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబూ 20 కోట్లు ఇవ్వు నా ఆస్తులు రాసిస్తా..

- సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే నైతికత చంద్రబాబుకు లేదు - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాష్‌రెడ్డి

అనంతపురంసిటీ, ఆగస్టు 4 ప్రభాతవార్త

తాను 2వేలకోట్లు సంపాదించానని చెబుతున్న చంద్రబాబునాయుడు తనకు 20 కోట్లు ఇస్తే తన ఆస్తులన్నీ నీకే రాసిస్తానని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చంద్రబాబునాయుడుకి సవాల్ విసిరారు. నగరంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మతో కలసి శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు తనపై చేసిన విమర్శలపై ఘాటుగాస్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు మాట్లాడిన మాటలు ఫ్యాక్షనిస్టు, క్రిమినల్‌గా ఉంటున్నాయన్నారు. చంద్రబాబు బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదని నన్ను నమ్ముకున్న వారికోసం ఎందాకైనా వెళ్తానని ఆయన స్పష్టం చేశారు. తనను ఉద్దేశించి చంద్రబాబునాయుడు పెద్దతోపువా అని వ్యాఖ్యలు చేశానని, ప్రజలకు సేవలు చేయడంలో తాను తోపునేనని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేస్తున్న కాబట్టే మా నియోజకవర్గప్రజలు నన్నుగుండెల్లో పెట్టుకున్నారని స్పష్టం చేశారు. జాకీపరిశ్రమ తనవల్లే పోయిందని చెప్పుకున్న చంద్రబాబునాయుడు ఇప్పటికీ జాకీ పరిశ్రమ టీడీపికి చెందిన వారి చేతుల్లోనే ఉందని గుర్తుంచుకోవాలన్నారు. అదే విధంగా మహిళా సంఘాల సభ్యులతో కలిసి అమ్మ డెయిరీని ఏర్పాటు చేశామని, వాస్తవాలు తెలుసుకుని చంద్రబాబునాయుడు మాట్లాడాలని ఆయన స్పష్టంచేశారు. రాప్తాడు రైతాంగానికి సాగు నీటిని అందించే విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, టీడీపీ నేతలలా ప్రాజెక్టుల పేరుతో దోచుకోవడం తన నైజాం కాదని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో మరోమారు తాను ఎమ్మెల్యేగా గెలుపొందుతానని, రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు అధికారం చేపడుతారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగారాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి గురించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయన వివరించారు.

ఎన్నికల విధుల్లో వాలంటీర్లను వినియోగిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి. అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 04, ప్రభాతవార్త ప్రతినిధి:

ఎన్నికల విధుల్లో వాలంటీర్లను వినియోగిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ఓటర్ల జాబితా సమగ్ర సవరణపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్య, నియోజకవర్గాల ఎన్నికల అధికారులు మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలన కార్యక్రమం 100% జరగాలని, కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని దోషరహితంగా తయారు చేయాలన్నారు. ఈ నెల 21వ తేదీలోగా సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఇప్పటి వరకు పురోగతి సరిగా లేదని, ఇప్పటికైనా తీవ్రంగా పరిగణించి అన్ని నియోజకవర్గాల్లో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఓటర్ల జాబితాను పక్కాగా పరిశీలించాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోను సరైన పురోగతి రావాలని, కొన్ని నియోజకవర్గాల్లో లింగనిష్పత్తి అసాధారణంగా ఉందని, దానిని సరిదిద్దాలన్నారు. 1020కిలోబడి నిష్ట ఉండాలని, ఓటర్లు, జనాభా నిష్పత్తిని కూడా సరిచూసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో 5 లక్షల ఓటర్ల జాబితా ఇంటింటా పరిశీలన కార్యక్రమంలో 100శాతం పూర్తి చేయాలని, మృతి చెందిన, వలసపోయినా, వివాహమై వేరే ప్రాంతాలకు వెళ్ళి మహిళల ఓటర్లు గుర్తించి సరైన విధానం అనుసరించి నమోదులు, మార్పులు చేర్పులు, తొలగింపులు చేపట్టాలన్నారు. వారానికి ఒక సారి తప్పనిసరిగా రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని, అభ్యంతరాలు ఉంటే విచారించి తగిన పరిష్కరించాలని, సంబంధిత తహశీల్దార్‌లు బిఎల్ఓలతో ప్రతిరోజు మాట్లాడి నిరాశ్రయులపై శ్రద్ధ వహించాలని, అట్టడుగు సమాజంలో ఉన్నవ ఆరికి, మురికి వాడలు, సంచార జాతులు, ఎస్‌సి ఎస్‌టి ప్రజలు, గిరిజన తాండాలు, ప్రతి ఒక్కరికీ విలువైన ఓటు హక్కు కల్పించాలన్నారు. బిఎల్ఓల ద్వారా ఎపిక్ కార్డులు పంపిణీ చేయరాదని, ఇండియన్ పోస్టల్ ద్వారానే ఎపిక్ కార్డు ఓటరుకు పంపిణీ చేయాలన్నారు. ఓటర్ల జాబితా సవరణను వారం వారం సమీక్షించడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఓటర్లను తొలగిస్తే సంబంధితులకు నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలన్నారు. తొలగించడానికి సహేతుకమైన కారణం ఉండాలని, 0 డోర్‌నెంబర్‌తో ఉన్న ఓటర్లకు ఒకే డోర్ నెంబర్ లో భారీగా ఉన్న ఓటర్లచిరునామాలకు వెళ్ళి ఆ లోపాలు అన్నిటిని సరిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ ఎన్నికల అధికారి చిన్నయ్య, ధర్మవరం తిప్పేనాయక్, కదిరి రాఘవేంద్ర, హిందూపురం పుట్టపర్తి ఎన్నికల అధికారి ఇన్‌చార్జ్ ఎఒ జిలాని, పుట్టపర్తి తహశీల్దార్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల యాక్షన్ చూసి తమ రియాక్షన్

- వీది రౌడీల్లా వ్యవహరిస్తున్న వైకాపా నాయకులు - ప్రజలను నమ్మకంతో జయించాలి - అధికారం శాశ్వతం కాదు

- ఓటమి భయంతోనే అధికార పార్టీ నాయకులు బరితెగింపు - మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

మాట్లాడుతున్న కంది కుంట వెంకట ప్రసాద్

కదిరి, ఆగస్టు 4 ప్రభాతవార్త

వైకాపా నాయకులు వీధి రౌడీల్లా వ్యవహరిస్తూ తమ కార్యకర్తలపై దాడు లకు పాల్పడ్డారని పోలీసులు మాత్రం చోద్యం చూస్తున్నారని టీడీపీ నియో జకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ధ్వజమెత్తారు. శుక్రవారం పట్టణంలో ని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడు తూ.. టీడీపీ అధినేత చంద్రబాబునా యుడు పర్యట నను విజయవంతం చేయడంలో కార్యకర్తలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలని తెలిపారు. అధినేతపర్యటన ముందే తమ కార్యకర్తలకు అపిల్ చేశానని, సమన్వయం పాటించి అధినేత పర్యటనను విజయవంతం చేయాలని ఎటువ ంటి గొడవలకు దిగరాదని తెలిపామన్నారు. అధికార పార్టీ నాయకులు మా త్రం ఇద్దరు టీడీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. జిల్లా ఎస్పీ కదిరిలో ఉన్నప్పటికీ చర్యలు తీసుకోక పోవడం బాధాకరమైన విషయ మన్నారు. దాడి అంశాన్ని పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లానని పట్టిం చుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఓటమి భయంతోనే అధికార పార్టీ నాయకులు దాడులకు పాల్పడుతు న్నారని దుయ్యబట్టారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తుందనే ఉద్దేశ్యంతోనే వీధి రౌడీల్లా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. పోలీసు అధికారులు నిష్పక్ష పాతంగా వ్యవహరించలేదన్నారు. ప్రజలను నమ్మకంతో జయించాలి, సమాజం కోసం రాజకీయా లు చేయాలి తప్పా స్వార్థం కోసం చేయరాదని హితవు పలికారు. ఓర్పుతో పోలీసు అధికారులకు చెబు తున్నాం.. అధికార పార్టీ నాయకుల ఆగడాలను కట్టడి చేయకపోతే పరిణా మాలు తీవ్రంగా ఉంటాయన్నారు. పోలీసుల యాక్షన్ చూసి తమ రియాక్షన్ ఉంటుందని తెలిపారు.

పయ్యావుల కేశవ్ ..దొంగ ఓట్లపై ధైర్యం ఉంటే విచారణకు సహకరించు

- సాగునీటి ప్రాజెక్టుల పేరిట దోచుకున్న చరిత్ర చంద్రబాబుది - మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

అనంతపురం సిటీ, ఆగస్టు 4 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలో దొంగ ఓట్లు చనిపోయిన వారి ఓట్లు గ్రా మాలలోలేనివారి ఓట్లపై ఆధారాలతో తాము ఫిర్యాదుచేస్తే పయ్యావులకేశవ్ ఎందుకంత ఆందోళన చెందుతున్నారని మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ వైసీపీ ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. జిల్లా వైకాపా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉరవకొండ ఎమ్మెల్యేపయ్యావుల కేశవ్ దొంగ ఓట్లతో గెలుస్తున్నారని ఆ ఓట్లపై తాము ఆధారాలతోసహా అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అయితే ఆ ఓట్లపై విచారణ జరగకుండా అధికారులను బెది రించే ధోరణిలో పయ్యావుల కేశవ్ మాట్లాడుతున్నారని విమర్శించారు. పయ్యావుల కేశవ్‌కు ధైర్యం ఉంటే దొంగ ఓట్లపై విచారణకు సహకరిం చాలన్నారు. రాష్ట్రంలో కుప్పంతో సహా అన్ని ప్రాంతాల్లోనూ టీడీపీ నేతలు దొంగ ఓట్లపైనే ఆధారపడి ఉన్నారని వాటిని నిష్పక్షపాతంగా అధికారులు తొలగించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు తన స్థాయిని దిగజారి రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడుతున్నారని విమర్శించారు. రాయలసీమ ప్రాజెక్టు లపై మాట్లాడే నైతికత చంద్రబాబుకు లేదని స్పష్టం చేశారు. హంద్రీనీవాలో 5 టీఎంసీల తాగు నీటి ప్రాజెక్టుగా మార్చిన ఘనత చంద్ర బాబుదని విమర్శించారు. దివంగత ముఖ్యమం త్రి రాజశేఖర్‌రెడ్డి 40 టీఎంసీలుగా హంద్రీనీవా మార్చి జీడిపల్లి వరకు తొలి దశ లోనే పూర్తి చేశారన్నారు. మిగిలిన పనులను కూడా 70 శాతం పైగా పూర్తి చేశారని, టిడిపి నేతలు మా త్రం ప్రాజెక్టుల పేరుతో దోచుకుతిన్నారన్నారు. రైతుల గురించి వ్యవ సాయం గురించి మాట్లాడే నైతికత చంద్రబా బుకు లేదన్నారు. చంద్రబాబునాయుడు చెప్పే అపద్దపు ప్రచారాలను జిల్లా ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని ఆయన స్పష్టం చేశారు.

02ATP27_02ATP27.qxd 04-08-2023 PM 11:11 Page 1

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

మరమ్మతులకు సిద్ధమైన గుంతలు పడ్డ రోడ్డు

డి.హిరేహాళ్ ఆగస్టు 4 ప్రభాతవార్త : గడప గడప పథకం ద్వార గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, రహదారుల అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరైనట్లు డి.హిరేహాళ్ ఎంపీడీఓ భాస్కర్‌బాబు తెలిపారు. డి.హిరేహాళ్ మండలంలోని 16 పంచాయతీల్లో గడప గడప పథకంద్వార ఒక్కో పంచాయతీకి రూ. 20 లక్షలు వంతున 94 అభివృద్ధి పనులు చేయడానికి రూ. 2.20 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన చెప్పారు. ఈ నిధుల నుండి డి.హిరేహాళ్ ఎస్సీ కాలనీ నుండి ప్రధాన జాతీయ రహదారి వరకు మరమ్మతులు కల్పించేందుకు రూ. 40 లక్షల నిధులు మంజూర చేసినట్లు ఎంపీడీఓ సూచించారు. మండల పరిధిలోని తొమ్మిది పంచాయతీల్లో ఎంజిఎన్ఆర్ఈజీహెచ్ పథకం నిధుల ద్వారా రూ. 60 లక్షతో 19 పనులు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఈ నిధులతో మురడి, మడేనహళ్ళి, జాజరకల్లు, ఓబుళాపురం, నాగలాపురం, ఎం.హనుమాపురం, సోమలాపురం, పులకుర్తి, దొడగట్ట పంచాయతీల్లో ఈ నిధులతో సిసి రోడ్లు నిర్మించాల్సి ఉందని ఎంపీడీఓ తెలిపారు.

బాలికల వివక్షపై విద్యార్థినిలకు అవగాహన

సమావేశంలో బాలికలకు అవగాన కల్పిస్తున్న హెచ్.ఈ

డి.హిరేహాళ్ ఆగస్టు 4 ప్రభాతవార్త : తల్లిదండ్రులు బాలికలపై వివక్ష చూపడం సరికాదని ఆరోగ్య విద్యా బోదకులు విజయభారతి తెలిపారు. శుక్రవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని కెజీబీవీ, జ్యోతిబాపూలే పాఠశాలల్లో విద్యార్థినిలకు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం, బాల్యవివాహాలు, బాలికలపై వివక్ష, బ్రూణ హత్యలు లాంటి పలు విషయాలపై ఆమె అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు మగ, ఆడ అన్న వ్యత్యాసం చూపరాదని నేడు బాలికలు బాలురు కంటే విద్యలో ముందున్నారని అది గమనించి మసలు కోవాలని ఈ విషయం విద్యార్థినిలు తల్లిదండ్రులకు అవగాహన పరచాలని ఆమె సూచించారు. ఆడ పిల్లలను చదవనిద్దాం, ఎదగ నిద్దాం, బాల్య వివాహాలు అరికడుదాం వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి విద్యావంతులు, మేదావులు, యువకులు నడుం బిగంచాలికసన అవసరం ఎంతైనా ఉందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో కెజీబీవీ ఎస్.ఓ. శిల్ప, జ్యోతిబాపూలే ప్రిన్సిపాల్ నారాయణస్వామి, ఎంపిహెచ్ఈఓ రాజశేఖర్, సూపర్‌వైజర్ జ్ఞానేశ్వరి, ఎంఎల్‌హెచ్‌పి సుకన్య, జోహారి, ఆరోగ్య కార్మకర్త రేఖ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బిటి రోడ్డు నిర్మాణపు పనులకు భూమిపూజ

బిటి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

లేపాక్షి, ఆగస్టు 4 ప్రభాతవార్త : సిరివరం పంచాయతీ పరిధిలోని గోపిదేవరపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా మంజూరైన 20 లక్షల రూపాయలతో శుక్రవారం బిటి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ నారాయణ స్వామి, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, అగ్రికల్చర్ బోర్డు చైర్మన్ ప్రభాకర్, వైకాపా నాయకులు శ్రీనివాసులు, బిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించి గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగానే గోపిదేవరపల్లి బిటి రోడ్డు నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంజునాథ్, జయరామిరెడ్డి, యువనాయకులు బాలు, తిప్పన్న, గోపాల్‌రెడ్డి, నారాయణస్వామి, ఆనంద్, రమేష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బయనపల్లి రహదారిలో కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ

భూమిపూజల నిర్వహిస్తున్న దీపిక

లేపాక్షి, ఆగస్టు 4 ప్రభాతవార్త : మండలంలోని కంచిన ముద్రం పంచాయతీలో బయనపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో గతంలో కురిసిన వర్షాలకు వంతెన పూర్తిగా కొట్టుకపోయింది. దీంతో దాదాపు నాలుగు సంవత్సరాలుగా ఆ రహదారి పూర్తిగా మూసుకపోయింది. బయనపల్లి గ్రామానికి వెళ్లాలంటే దాదాపు మూడు కిలోమీటర్ల పైబడి తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కల్వర్టు నిర్మాణంపై పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది. కల్వర్టునపరిశీలించిన రాజకీయ నేతలు మాటలు నీటి మూటలు అయ్యాయి. దీంతో ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే ఇటీవ ల మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, వైస్ఎంపిపి అంజన్‌రెడ్డి, తదితరులు ఈవిషయాన్ని హిందూపురం నియో జకవర్గం ఇన్‌చార్జ్ దీపికా దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన దీపిక ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కల్వర్టు నిర్మాణానికి 20 లక్షల రూపాయ లు మండల పరిషత్ నిధులు మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక చేత కల ్వర్టు నిర్మాణానికి భూమిపూజ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి ఆదినారాయణ, సర్పంచులు అశ్వత్థనారాయణ, ఆదినారాయణ, మంజు నాథ్, ఎంపిటిసిలు బోర్ల అంజనరెడ్డి, కిషన్, చలపతి, ఉపసర్పంచు వెంకటే ష్, మున్సిపల్‌కౌన్సిలర్లు షాజియా, మనీ, నాయకులు రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, నక్కలపల్లి శ్రీరామ్‌రెడ్డి, మద్దిపి శ్రీనివాస్ రెడ్డి, పోస్టు వెంకటరెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, గోపాలప్ప, ఆనంద్, అడివన్న, మాజీ సర్పంచు నాయనపల్లి తిప్పన్న, రామాంజి, నాగేపల్లి శంకర్‌రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, గంగాధర్‌స్వామి, ప్రసాద్, నరస, మోహన్, ఇర్ఫాన్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎండిఓ

బెలుగుప్ప, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండల పరిధిలో వీరంగపురం గ్రామ సచివాలయాన్ని ఆకస్మాత్తుగా ఎండిఓ రామచంద్ర తనిఖీ నిర్వహించారు. ఆ గ్రామ సచివాలయంకు సంబంధించిన రికార్డులను తనిఖీ నిర్వహించి హాజరు కానీ అటెండ్ రిజిస్ట్రార్‌ను చూసి సచివాలయంలో పని చేస్తున్న ఉద్యోగికి మెమో అందించారు. ప్రతి ఉద్యోగి సమయాన్ని పాటించి పనులు నిర్వహించాలని, ఆ గ్రామంలోని ప్రజలకు సేవలు చేయాలని ఉద్యోగులకు సూచించారు. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లారెడ్డి, పంచాయితీ సెక్రెటరీ శ్రీరాములు, గ్రామ వ్యవస్యా అధికారి అఖిల తదితరులు పాల్గొన్నారు.

జాతీయ త్రోబాల్ పోటీల్లో ద్వితీయ స్థానం

విద్యార్థికి ప్రశంసాపత్రం అందచేస్తున్న దృశ్యం

హిందూపురం, ఆగస్టు 4 ప్రభాత వార్త : స్థానిక వివేకానంద మిలీనియం స్కూల్ కరస్పాండెంట్ బైసాని రాంప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ త్రోబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్న స్కూల్ విద్యార్థులు అంజుం, రక్షిత్‌లు ద్వితీయ స్థానం సాధించడంతో శుక్రవారం పాఠశాలలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వైసిపి ఇన్‌చార్జ్ దీపిక, గుడ్డంపల్లి వేణురెడ్డి, ఆనంద్‌రెడ్డిలు కార్యక్రమానికి హాజరై ఆ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించి అభినందించారు. చక్కటి విద్యతో పాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులు, పాఠశాలకు, ఈ ప్రాంతానికి మంచి పేరు తెచ్చారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, టిడిపి నాయకులు పాల్గొన్నారు. పాఠశాలకు తొలిసారిగా వచ్చిన సందర్భంగా దీపికను ఘనంగా సత్కరించారు.

మంత్రిని కలిసిన పురం నాయకులు

మంత్రితో మాట్లాడుతున్న వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి

హిందూపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త : వైసిపి రాయలసీమ కో ఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మున్సిపల్ వైస్‌చైర్మన్ బలరామి రెడ్డి, తదితరులు తిరుపతి వెళ్లి కలిశారు. శుక్రవారం మంత్రి కార్యాలయంలో పలు అంశాలపై మాట్లాడినట్లు తెలిసింది. మంత్రిని కలిసిన తిమ్మారెడ్డి, రవీంద్రుడు, లక్ష్మినారాయణ, తదితరులు వున్నారు.

చంద్రబాబును కలిసిన టిడిపి పార్లమెంట్ కో ఆర్డినేటర్

చంద్రబాబుకు పుష్పగుచ్చం అందచేస్తున్న చంద్రమోహన్

హిందూపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా పర్యటనకు టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు వచ్చిన సందర్భంగా ఆ పార్టీ పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చ ం అందచేశారు. హిందూపురంలో పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు, తదితర అంశాలపై అధినేతకు వివరించినట్లు ఆయన తెలిపారు.

గజగౌరి వ్రతం

గౌరీ విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న పూజారులు

బెలుగుప్ప, ఆగస్టు 4 ప్రభాత వార్త : మండల కేంద్రంలో వాసవి కల్యాణ మండపంలో ఆర్యవైశ్యులకు సంబంధించిన మహిళలు గజ గౌరి వ్రతంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా సంఘ సభ్యులు మాట్లాడుతూ.. 30 సంవత్సరాలకు ఒకసారి అధిక శ్రావనమాసంరావడంవల్ల ఈగజగౌరి వ్రతం చేయడం వల్ల మహిళలకు ఆయుష్య పెరుగుతుందని తెలిపారు. గౌరి విగ్రహానికి అష్టోత్తర పూజను నిర్వహించి పుష్పఅలంకారాలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆర్య వైశ్య మహిళలు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వచ్చిన వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

చిటుక వ్యాధి నివారణ టీకాలు

గొర్రెలకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

బెలుగుప్ప, ఆగస్టు 4 ప్రభాతవార్త : మండల పరిధిలో కాలవ పల్లి, గంగవరం గ్రామాల్లో కిష్టప్ప అనే గొర్రెల కాపరి, మంగళవారం రోజు ఒక గొర్రె ఆకస్మాత్తుగా చనిపోవడంతో పశువైద్యాధికారి రమేష్, నాగబాబు చనిపోయిన గొర్రెకి పరీక్షలు నిర్వహించి దీనిని చిటుక వ్యాధి వల్ల చనిపోయిందని నిర్ధారించారు. ఆ గొర్రెల కాపరికి చెందిన గొర్రెలు, మేకలకు ఉచితంగా టీకాలను అందజేశారు. అందులో భాగంగా గంగవరం గ్రామానికి చెందిన గొర్రెల కాపరికి చెందిన వాటిని టిపిఆర్ వ్యాధి టీకాలను వేసి గొర్రెలకు సంబంధించిన సలహాలు, సూచనలు అందించారు. వర్షాకాలంలో జాగ్రత్తలు పాటించాలని గొర్రెలకాపర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీలను శుభ్రం చేయించిన మున్సిపల్ అధికారులు

శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం), ఆగస్టు 04, ప్రభాతవార్త

పొంగి పర్లుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్‌హోల్ (గతంలోఫోటో)

మరమ్మత్తుల తరువాత శుభ్రంగా ఉన్న డ్రైనేజీ మ్యాన్‌హోల్

వార్త ప్రభావం

"పొంగి పొర్లుతున్న డ్రైనేజీలు" అనే శీర్షికన శుక్రవారం ప్రభాతవార్త నందు ప్రచురితమైన కథనానికి స్పందించినమున్సిపల్ అధికారులు తక్షణం అండర్ గ్రౌండ్ డ్రైనేజీలకు మరమ్మత్తులు నిర్వహించి శుభ్రం చేయించారు. కమీషనర్ కె.వి.మధుసూధన్ రెడ్డి, ఛైర్మన్ తుంగా ఓబుళపతిలు వార్త కథనానికి స్పందిస్తూ తమ సిబ్బందిని ఆదేశించడంతో వారు హుటాహుటిన శుక్రవారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి మరమ్మత్తులు నిర్వహించి శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్, ఛైర్మన్‌లు మాట్లాడుతూ, పట్టణ పరిధిలో ఏవైనా ఇలాంటి సమస్యలు ఉంటే తక్షణం తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు. అలాగే చేతికి అందే అంత ఎత్తులో ఉన్న కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్‌పై విద్యుత్ శాఖ ఎఇ స్పందిస్తూ కాంట్రాక్టర్ అందుబాటులో లేకపోవడంతో కంచె వేయలేకపోయామని, త్వరలోనే కంచెనుఏర్పాటు చేసి ప్రాణహాని జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కాగా వార్త కథనంతో డ్రైనేజీలు శుభ్రం కావడం పట్ల కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఐక్యతా బలం చాటుకోగలిగితేనే రాజకీయ భవిష్యత్తు

-కురుబ సంఘం నేతలు

ఐక్యతా బలం చాటుతున్న కురుబ సంఘంనాయకులు

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 04, ప్రభాతవార్త : కురుబలంతా ఐక్యతా బలం చాటుకోవడం ద్వారానే రాజకీయ భవిష్యత్తు సాధించుకోగలమని శ్రీసత్యసాయి జిల్లా కురుబ సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని సాయి అరామం నందు జిల్లా కార్యవర్గం ఏర్పాటు కొరకు కురబ సామకోటి ఆదినారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అనంతపురం జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు బోరంపల్లి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు నెమలివరపు ఈశ్వరయ్య, కార్యదర్శి రాజేష్, పిడుగు కృష్ణమూర్తి తదితరులతో పాటు శ్రీసత్యసాయి జిల్లాలోని వివిధ మండలాల నుండి అధిక సంఖ్యలో కురుబ కులస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, అనంతపురం జిల్లా నుండి శ్రీసత్యసాయి జిల్లా ఏర్పడి ఇంత కాలం అవుతున్న నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకోలేకపోవడం శోచనీయమన్నారు. కురుబ సంఘం అధ్యక్ష పదవి పార్టీలకు అతీతంగా సంఘం అభివృద్ధి కోసం ఎంతో కీలకమైందన్నారు. జిల్లాలోని కురుబలకు సంఘటనలు జరిగిన సమయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, అధ్యక్షుడు భరోసా ఇచ్చే విధంగా కార్యవర్గం పని చేయాలని, శ్రీసత్యసాయి జిల్లా నందు కురుబలు అధికంగా ఉన్నారని, దగ్గర్లో ఎన్నికలు సమీపిస్తున్నందు జిల్లా అధ్యక్షునిగా ఉండే వ్యక్తి రాజకీయ పార్టీలన్నింటితో పాటు ఆయా పార్టీల విధివిధానాలు, సిద్ధాంతాలు, జెండాలు, అజెండాలు ప్రక్కన పెట్టి, ఎవరు ఏ పార్టీలో ఉన్నా మన కురుబ సంఘం నాయకుడు అంటే సంఘానికి పాటుపడే వ్యక్తి కావాలన్నారు. గతంలో మన కురుబల బలాన్ని బట్టే ఎంపి, ఎమ్మెల్యే టికెట్‌లు, మంత్రి పదవులు ఇచ్చారని, అందుకే మన సంఘానికి పాటుపడే వ్యక్తినే అధ్యక్షునిగా ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెబ్బల మల్లికార్జున, కురుబ శివానంద్, ఎజ్జె చెన్నప్ప, కెసాని ఆదినారాయణ, బలుగుండ్ల శ్రీనివాసులు, తలమర్ల కమ్మన్న, అంగడి ప్రభాకర్, కోటి బాబు, కోటి వెంకటేష్, రాజశేఖర్, కొండన్న, కిరణ్‌బాబు, రాజు, నరేష్, శివానంద, నాగరాజు, వెంకటేష్ తదితరులతో పాటు కురుబ సంఘంనాయకలు, కార ్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొడపగానిపల్లిలో పాలంబడి

రైతుల వ్యవసాయ క్షేత్రంలో పాలంబడి కార్యక్రమం దృశ్యం

కొత్తచెరువు, ఆగస్టు 04, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొడవగానిపల్లి గ్రామంలో వేరుశనగ పంట సస్యరక్షణపై వ్యవసాయాధికారులు శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. రైతు శిక్షణ కేంద్రం ఎడిఎ సనావుల్లా, మండల వ్యవసాయాధికారి నటరాజ్ ఆధ్వర్యంలో రైతులతో కలసి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేరుశనగ పంటకు సోకే వ్యాధులు, వాటి నుండి పంటలను కాపాడుకోవడానికి చేపట్ట వలసిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. 14 వారాల పాటు సమగ్ర పంట యాజమాన్యం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం కలిగేలా రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతుభరోసా కేంద్రంలో రైతలుకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేలమ్మ, నరసింహారెడ్డి, సింగిల్ విండో ప్రసిడెంట్ రఘునాథ్ రెడ్డి, ఎంపిటిసి ధనలక్ష్మి, బయపరెడ్డి, విఎఎలు సాయికౌసిక్, ధనుంజయ, గడ్డం శ్రీనివాసులు, డీలర్ లక్ష్మినారా యణ, రమణారెడ్డి, పుల్లారెడ్డి, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతుభరోసా కేంద్రం వద్ద అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయాధికారి నటరాజ్

పాఠశాల నుండి గెంటేయబడ్డ దళిత విద్యార్థినికు న్యాయం చేయాలి..!

-బెతస్థ పాఠశాల కరస్పాండెంట్‌ను వెంటనే అరెస్టుచేసి ఎంఈఓను సస్పెండ్ చేయాలి -అంబేద్కర్ విగ్రహంవద్ద నిరసన, తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాలో విద్యార్థి సంఘాలు

డిప్యూటీ తహశీల్దార్ మునీంద్రకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త : బెతస్థ పాఠశాల కరస్పాండెంట్‌ను వెంటనే అరెస్టుచేసి ఎంఈఓను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఆమిద్యాల గ్రామంలోని బెతస్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి నిర్దాక్షిణ్యంగా గెంటేయబడ్డ 2వ తరగతికి చెందిన దళిత విద్యార్థిని జాహ్నవికు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం ఉరవకొండ పట్టణంలో ప్రైవేటు పాఠశాలల బంద్ నిర్వహించిన విద్యార్థి సంఘాలు బాధిత విద్యార్థిని తండ్రి ఓబులేసుతో కలిసి స్థానిక క్లాక్‌టవర్ కూడళిలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపి ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయం చేరుకొని ధర్నా నిర్వహించారు. కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించిన విద్యార్థి సంఘాల నాయకులను ఎస్ఐ వెంకటస్వామి సిబ్బంది అడ్డుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ బెతస్థ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వం కేటాయించిన ఉచిత సీటు ద్వారా చదువుకొంటున్న జాహ్నవి తండ్రిను ఫీజులు కట్టాలని వేధించి, పుస్తకాలకు డబ్బు కట్టించుకొనిమరీ అమానుషంగా పుస్తకాలు లాక్కొని విద్యార్థినిను పాఠశాల నుండి గెంటేశారని వాపోయారు. పాఠశాల యాజమాన్యం డబ్బు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసినా ఎంఈఓ పట్టించుకోలేదని ఆయన ప్రైవేటు పాఠశాలలకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆయనన్ను సస్పెండ్‌చేసి, బెతస్థ పాఠశాల కరస్పాండెంట్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదుచేసి వెంటనే అరెస్టు చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం డిప్యూటీ తహశీల్దార్ మునీంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల ఆందోళనలకు మద్దతు తెలిపిన డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థపకులు మీనుగ గోపాల్, ఈ కార్యక్రమంలో జీవీఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే పురుషోత్తం, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి మధుప్రసాద్, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి చిరంజీవి, ఎంఆర్‌సీఎస్ జిల్లా అధ్యక్షులు బండారు పృథ్వీరాజ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌బాబు, ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షులు భీమేష్, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సింహాద్రి నాయక్, నాయకులు ఎంఎస్ఎస్ మండల అధ్యక్షులు ధనుంజయ, రామాంజినేయులు, బాలకృష్ణ, టీఎస్ఎస్ఎఫ్ నాయకులు రాజశేఖర్, ఎంఆర్‌పీఎస్ నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

- ఎంఈఓ వెంకటరమణ నాయక్

ఎంఈఓతో కిట్ల పంపిణి దృశ్యం

అమరాపురం, ఆగస్టు 4,ప్రభాతవార్త: మండల పరిధిలో పుల్లికుంట గ్రామంలో జగనన్న స్టౌక ఆహారం జగనన్న గోరుముద్ద పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఎంఈఓ వెంకటరమణ నాయక్ హాజర య్యారు. ఈ కార్యక్రానికి ముఖ్య అతిధిలుగా ఉప సర్పంచ్ వెంకటరమనప్ప, వైఎస్సార్‌సిపి సోషియల్ మీడియా కో కనీకవనర్ మంజునాత్, అంగన్వాడి కార్యకర్త సరోజమ్మ తదితరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భవతులు, బాలింతలకు స్టౌక ఆహారం అందించాలనే సంకల్పంతో జగనన్న గోరు ముద్ద కార్యక్రమం, పాలామృత కార్యక్రమాలను మరియు వైఎస్ఆర్ కిట్లు ప్రతి నెల అందించనున్నట్లు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉప సర్పంచ్ సమక్షంలో కిట్లను పంపిణి చేశారు. ఆదేవిధంగా అంగన్వాడి కార్యకర్తల సమక్షంలో తల్లి పాల వారోత్సవాలపై ర్వాలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు

జగనన్న పౌష్టిక ఆహారం వైఎస్ఆర్ పిహెచ్ఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

– సిడిపిఓ పద్మవతి

వైఎస్ఆర్ కిట్ల పంపిణి దృశ్యం

అమరాపురం, ఆగస్టు 4,ప్రభాతవార్త: అమరాపురం మరియు తమడేపల్లి గ్రామం నందు జగనన్న గోరుముద్ద మరియు సౌష్టిక ఆహారం వైఎస్ఆర్ పిహెచ్ఆర్ కిట్ల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సిడిపిఓపద్మవతి హాజరయ్యారు. ఈ కార్యక్రానికి ముఖ్య అతిధిలుగా జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, ఎంపీపీ ఈరన్న, ఎంపిటిపి నరసింహమూర్తి, సూపర్‌వైజర్ కమలమ్మ తదితరుపాల్గొన్నారు. ఈసందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భవతులు, బాలింతలకు సౌష్టిక ఆహారం అందించాలనే సంకల్పంతో జగనన్న గోరు ముద్ద కార్యక్రమం, పాలిమృత కార్యక్రమాలను మరియు వైఎస్ఆర్ కిట్లు ప్రతినెల అందించనున్నట్లు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఎంపీపీ, జడ్పిడిసి సమక్షంలో ఆమె కిట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమం నందు అంగన్వాడి కార్యకర్తల పాల్గొన్నారు.

వార్త కథనానికి స్పందన

కంబదూరు, ఆగస్టు 4,ప్రభాతవార్త: మండలంలో సమయపాలన పాటించని పశువైద్య శాఖ అధికారులు అనే కథనం ఆగస్టు 3వ తేదిన గురువారం రోజున తెలుగు జాతీయ దినపత్రిక వార్త పత్రికలో ప్రచురితం అయ్యింది. వార్త కథనానికి స్పందించిన వెటర్నరీ ఏడి నాగేశ్వరరెడ్డి ఇక నుంచి రోజు కూడా పశు వైద్య శాఖ సిబ్బంది సమయ పాలన పాటించి విధులకు సక్రమంగా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని వార్తకు తెలిపారు. ఒక్కోసారి ఫీల్డ్‌కు వెళ్ళినప్పుడు వైద్య శాల తప్పని సరి సరిస్థితిల్లో మూసివేయాల్సి వస్తుందని అన్నారు.

మాజీ సర్పంచు జాజూరు నంజుండప్ప మృతి

జాజూరు నంజుండప్ప (ఫైల్‌ఫోటో)

బ్రహ్మసముద్రం, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండలంలోని పడమటి కోడిపల్లి గ్రామానికి చెందిన జాజూరు నంజుండప్ప గత 15 రోజులుగా అనారోగ్యంతో బెంగుళూరు ఆసుపత్రిలో బాధపడుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఈయన పడమటి కోడిపల్లి సర్పంచుగా 1987 నుంచి 1992 వరకు ప్రజలకు సేవలు అందించారు. ఈయన మృతి పట్ల కుటుంబ సభ్యులతోపాటు గ్రామ

ఆగస్టు 6, 7, 8 తేదీల్లో టిడిపి నేతల బృందం ప్రాజెక్టుల సందర్శన
- ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టాలని నిర్ణయం.. బికె.పార్థసారథి

అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి నేతలు మరో ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. సాగునీటి ప్రాజెక్టుల పట్ల వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఎత్తి చూపుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కొన్ని ప్రాజెక్టులను సీమ జిల్లాలో పర్యటించిన విషయం తెలిసిందే. చంద్రబాబును మార్గదర్శకంగా చేసుకుని పలు సాగునీటి ప్రాజెక్టులను పలు సాగునీటి పథకాలను పరిశీలించి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టాలని ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి నేతలు నిర్ణయానికి వచ్చారు. ఈ నెల 6, 7, 8 తేదీల్లో పలు ప్రాజెక్టులను సందర్శించాలని ప్రణాళిక రూపొందించుకున్నారు. వివరాల్లోకి వెళితే.. హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పరిశీలన, ఆగిపోయిన పనులు, రైతులకు నష్ట పరిహారం చెల్లించని విషయాలను దృష్టిలో పెట్టుకుని ఉమ్మడి అనంత పురం జిల్లా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర నాయకులు, ముఖ్య నాయకులు మూడు రోజులపాటు హంద్రీనీవా ప్రాజెక్టులను సందర్శిస్తారని శ్రీ సత్యసాయి జిల్లా టీడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బికె. పార్థసారథి ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 6వ తేదిన పుట్టపర్తి, ధర్మవరం నియోజకవర్గాలకు సంబంధించిన జిల్లేడుబండ ప్రాజెక్టును సంద ర్శించి ఉంటుంది అని చెప్పారు. ఆగస్టు 7వ తేదిన మడకశిర నియోజక వర్గంలో జరిగిన హంద్రీ నీవా సుజల స్రవంతి పనులు పరిశీలన ఉంటుంది అని, మడకశిర, అగళి, రొళ్ల, గుడిబండ, అమరాపురం మండలాల్లో పర్యటన ఉంటుంది అని ఆయన తెలిపారు. ఆగస్టు 8వ తేదిన పేరూరు, హంద్రీ నీవా ప్రాజెక్టు పనులు పరిశీలన ఉం టుందని బికె.పార్థసారథి తెలిపారు. ఈ కార్యక్రమ ంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు పాల్గొని వారి పరిధిలో ఉన్న సమస్యలను వివరిం చాలని కోరారు.

బికె.పార్థసారథి

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో న్యాక్ కమిటీ పర్యటన

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

.ప్రభుత్వ ఆర్ట్ స్ కళాశాలలో న్యాక్ కమిటీ శుక్రవారం పర్యటించింది. రెండు రోజుల పర్యటనలో భాగంగా ముగ్గురు కమిటీ సభ్యులు సందర్శించారు. ప్రొఫెసర్ దామోదర్ మిశ్రా నేతృత్వంలోని బృందం సభ్యుల కు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎసిఆర్ దివాకర్‌రెడ్డి, న్యాక్ కోఆర్డినేటర్ అచ్యు తానంద, కళాశాల సిబ్బ ంది, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనం తరం కళాశాల అభివృద్ధి, ఐదేళ్ల కాలంలో వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి పవర్‌పాయింట్ ద్వారా తెలియ జేశారు. చైర్మన్ దామోదర్ మిశ్రా, సభ్యులు రామచంద్రమోహన్, సుజాత, అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. తర్వాత న్యాక్ కో-ఆర్డినేటర్ అచ్యుతా నంద వివిధ అంశాలపై అనగా అకడమిక్, పరిశోధన, ఉన్నత విద్య, ఉపాధి పరంగా విద్యార్థులు సాధించిన ప్రగతిని వివరించారు. తర్వాత సభ్యులు కళాశాలలోని వివిధ విభాగాలను అనగా కామర్స్, తెలుగు, బాటనీ, జువాలజీ, చరిత్ర వంటి అన్ని విభాగాలను సందర్శించి వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. న్యాక్ సందర్భంగా వివిధ విభాగాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం జరిగింది. వాటి పురోగ, సాధించిన ప్రగతి, నిర్వహించిన కార్యక్రమాలతో కూడిన ఫోటో గ్యాలరీలను విభాగాలు ఏర్పాటు చేశారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి వంటి అనేక విభాగాలు అంతర్జాతీయ, జాతీ య స్థాయిలో తమ విద్యార్థులు, విభాగాలు సాధించిన పురోగతిని సభ్యులకు వివరించారు. వారు కూడా (సభ్యులు) తమకు కావాల్సిన సమాచారం గురి ంచి చాలా కూలంకుషంగా తెలుసుకున్నారు. అందరితో స్నేహ పూర్వకంగా మాటాడుతూ.. అన్నీ విభాగాల సందర్శనను ముగించారు. తర్వాత పూర్వ విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందితో వేరువేరుగా మాట్లాడారు. అనంతరం సాయంత్రం డ్రామా హాలులో ఏర్పాటు చేసిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనను సందర్శించి కళ్ళాఆల రికార్డులు, హాస్టల్ వివరాలను సేకరిస్తారు.

7న తిరుపతిలో జరుగు బిసి మహాసభ జయప్రదం చేయండి
- మా వృత్తిలో మా పన్నుల వాటా.. మాకే కేటాయించాలి
- ఏపి ఏడబ్ల్యూఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విబి భాస్కర్‌బాబు

అనంతపురం కల్చరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త

తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో ఈ నెల 7వ తేదిన జరిగే జాతీయ బిసి మహా సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేతివృత్తిదారులు, బిసి సంఘాల నాయకులందరూ తప్పక హాజరై జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టిజాన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ (ఏపిఏడబ్ల్యూఏ) ప్రధాన కార్యదర్శి వీబి భాస్కర్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని పాతూరులో గల రాష్ట్ర చేతి వృత్తిదారుల సమాఖ్య కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో విబి భాస్కర్‌తోపాటు బిసి రాష్ట్ర నాయకులు ఎస్ ఆర్ నాగభూషణం, చేతివృత్తుల రాష్ట్ర అధ్యక్షులు (సిపిఐ) లింగమయ్య, విశ్వబ్రాహ్మణ రాష్ట్ర నాయకులు రంగాచారి, ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు దాసగానిపల్లి కుళ్లాయప్ప, ప్రముఖ చిన్న పిల్లల వైద్యుడు హరిప్రసాద్, ఈడిగ సంఘం జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. బిందేశ్వర ప్రసాద్ మండల్ (బిపి మండల్) ప్రతిపాదించిన 40 రకాల విధానపరమైన సిఫార్సులను, రిజర్వేషన్ ప్రక్రియలను ఈ బలహీన వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు దలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అమలుకు చట్టపరమైన అసెంబ్లీ, పార్లమెంటు చట్టాలు చేయాల్సి ందిగా డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో సఖల చేతివృత్తి దారులు తరతరాలుగా చేస్తున్న వారి వృత్తికి ప్రభుత్వాలు తీసుకుంటున్న గ్లోబలైజేషన్ నిర్ణయాల వలన వారి వృత్తిలోని వారు రోజు వారి కూలీలుగా మిగిలారనే విషయాన్ని ప్రస్తావిం చారు. ఈ సమా వేశంలో బిసి నాయకులు అనిల్, సురేంద్ర, వాల్మీకి హరి, బెస్త వెంకటేష్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపి ఏడబ్ల్యూఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విబి భాస్కర్‌బాబు

బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించటమే ప్రభుత్వ లక్ష్యం
- సర్పంచు నారాయణస్వామి, ఎంపీటీసీ సభ్యుడు కాయల మహేష్ వెల్లడి

పామిడి, ఆగస్టు 04 ప్రభాతవార్త

గర్భనీలు, బాలింతలు, చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం వైఎస్ ఆర్ సంపూర్ణ పోషణ పథకానికి శ్రీకారం చుట్టిందని సర్పంచు నారాయణస్వామి, ఎంపీటీసీ సభ్యుడు కాయల మహేష్ పేర్కొన్నారు. మండల పరిదిలోని అనుంపల్లి నందు శుక్రవారం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం కింద ఇంటింటికి సరుకుల పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం ద్వార అంగన్‌వాడి కేంద్రాలను బలోపేతం చేయటం తద్వార గర్భనీలు, బాలింతలు చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించటమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అనా న్నరు. ఇప్పటికే అమలవుతున్న వైఎస్ఆర్ అమృత హస్తం, మదా ్యహ్నా బోజన పథకం, బాలామృతం, వైస్ఆర్ బాల సంజీవనికి అధనంగా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తుండటం గర్వించదగ్గ విషయం అని తెలియజేశారు. అనంతరం లిఖిత, పామిడి వీరాంజనేయులు 3 కేజీల బియ్యం, కందిబ్యాల్లు కేజీ, మంచు నూనే అర్ధకేజీ, రాగిపిండి 2 కేజీలు, అటుకులు కేజీ, బెల్లం 250 గ్రాములు, వేరుశెన గచిక్కీ 250 గ్రాములు, ఎండు కర్జూరం 250 గ్రామల కిట్లను గర్భనీలు, బలింతలు, చిన్నారులకు పంపిణీ చేస్తూ నెలకు కోడిగ్రుడ్లు, 25, నెలకు 5 లీట్ల పాలు అందించటం జరుగుతుందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్షావలి, ఏఎన్ఎం జయలక్ష్మి, సచివాలయ మహిళా పోలీస్ సుమంగళి, అంగన్‌వాడి కార్యకర్త అనసూయమ్మ, గర్భనీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

పోషణ కిట్లను పంపిణీ చేస్తున్న సర్పంచు నారాయణస్వామి.

లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం అమలు పరుద్దాం
ఆడపిల్ల అభివృద్ధికి తోడ్పడుదాం...డాక్టర్ స్వాతిలక్ష్మి

బుక్కరాయసముద్రం, ఆగష్టు 4 ప్రభాతవార్త

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం అమలు పరుద్దాం ఆడపిల్లల అభివృద్ధికి తోడ్పడుదాం అనే అవంమీద శుక్రవారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని శిద్దరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల వైద్యాదికారి స్వాతిలక్ష్మి,హెల్త్ ఎడ్యుకేటర్ పర్వీన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు గ్రామీణ ప్రాంతాల్లో పుట్టబోయేది ఆడ శిశువు అని తెలియగానే కొన్ని కుటుంభాలు గర్భస్రావానికి సిద్దపడటం జరుగుతుందన్నారు.దీనిని అరికట్టాలనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. అదే గర్భస్థ పిండ పరీక్ష ప్రక్రియ నియంత్రణ దుర్వినియోగ నివారణ చట్టం 1994 ఈ చట్టం ప్రకారం లింగ నిర్ధారణ ప్రక్రియ నిర్వహిం చేవారు,చేయించుకొనే వారు, ప్రోద్భలం చేసేవారు శిక్షార్హులన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు చదువు కోవడం చాల ముఖ్యంతర్వాత ఆడపిల్లకు పెళ్లి వయసు 21 సంవత్స రం నిండేంతవరకు పెళ్లిచేయకపోవడం అన్నింటికన్నా శ్రేయస్కరం బాల్య వివాహాలు చట్టరీత్యానేరం,యుక్త వయసులోవలే గర్భందాల్చడం వలన అనేక దుష్పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది దీనివల్ల తల్లికి చాలా రకాలుగా రిస్క్ అనేది ఉంటుంది కాబట్టి బాల్య వివాహాలు చేయకపోవడం మంచిదన్నారు. గర్భంలో ఉన్నది ఆడపిల్ల అని తెలుసుకొని గర్భస్రా వం చేయించు కోవడం వలన అమ్మాయిల సంఖ్య అబ్బా యిల సంఖ్య కన్నా చాలా తక్కువ అవుతున్నది ఇలాగే కొనసాగితే మగవారి తల్లి, చెల్లి, అక్క,భార్య ఉండరన్నారు. వారు లేక పోతే సృష్టి లేదు ప్రతీ సృష్టి జరగదు కాబట్టి గర్భస్త పిండ నిర్ధారణ చట్టం ప్రకారం విరుద్దం,ఈ చట్టం అమలకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ మోహన్‌రావు,హెల్త్ ఎడ్యు కేటర్ పర్వీన్ సూపర్‌వె ైజర్లు ఈశ్వ రమ్మ,సచివాలయం ఏఎన్ఎం నాగలక్ష్మి, యంయల్‌హెచ్‌పి మంజు భార్గవి, పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు నీరజ, ఆశవర్కర్లు తదితిరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లడుతున్న అదికారులు

దాడులు ఆపకపోతే ప్రతి దాడులే శరణ్యం
- సహనం చేతకాని తనం కాదు.. తిరుగుబాటు నేర్పుతుంది.. సాకే హరి

రాప్తాడు, ఆగస్టు 4 ప్రభాతవార్త

దళితులపై దాడులు ఆపకపోతే తిరుగుబాటే శరణ్యంగా మారక తప్పదని ఎ స్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. శుక్రవారం మొహరం పండుగలో దళితులపై జరిగిన దాడులను నిరసిస్తూ రాప్తాడు మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్‌లో ప్రధాన రహదారిపై కూర్చుని నినాదాలు చేశారు. అక్కడ నుంచి ర్యాలీగా బయల్దేరి తహవీల్దారు కార్యాలయం చేరుకుని ధర్నా చేపట్టి సమస్యల వినతిపత్రం తహశీల్దారు లక్ష్మీనరసింహకి సమర్పించారు. ధర్నాకే స్వాతంత్ర కుమారి అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల నాయకులు ఓ.నల్లప్ప, కెపి నారాయణస్వామి, హరి, గోపాల్, ఓ.పెద్దన్న, కదిరప్ప, చిన్న ఆంజినేయులు, మరూరు చిన్న బికెఎస్ ఆనంద్, పరమేష్, నిశార్ అహ్మద్ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దళితులను అనేక చోట్ల అకారణంగా చావ బాదారని వాపోయారు. అమ్మవారి పల్లి గ్రామంలో దళిత కుమార్‌పై కురుబ ఎర్రిస్వామి వేట కొడవలితో దారుణంగా నరికాడన్నారు. కుమార్ చావు బతుకుల మధ్య బెంగుళూరు చికిత్స పొందుతున్నాడని తెలిపారు. వినాయక చవితి, పీర్ల పండుగల్లో బరితెగించి దాడులకు పాల్పడ్డారని వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అంటరాని తనం నేరమనే విధంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు రంగాపురం పుల్లప్ప, రేకలకుంట రామాంజినేయులు, బానాశి శీనా, రాజు, శాంతమ్మ, లక్ష్మమ్మక్క, దాడులకు గురైన బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

వెంటనే ఉపాధ్యాయులకు రెండు నెలల జీతాలు విడుదల చేయాలి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

బదిలీ ఉపాధ్యాయులకు రెండు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని ఏపిటిఎఫ్ నేతలు పేర్కొన్నారు. శుక్రవారం వారు నేడు (శనివారం) తహశీల్దారు కార్యాలయం వద్ద నిర్వహించనున్న నిరసన కార్యక్రమం గురించి మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 35వేల మంది బదిలీ, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు, ప్లస్‌టు కెళ్లిన ఉపాధ్యాయుల, ఎంఈఓ2ల జూన్, జులై నెలల జీతాల చెల్లింపులు తీవ్ర జాప్యం జరుగుతున్నందున, ఏపిటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు శనివారం అనంతపురం జిల్లాలోని అన్ని మండల తహశీల్దారు కార్యాలయాల ఎదుట సాయంత్రం 4 గంటల నుంచి నిరసన ప్రదర్శన చేసి తహశీల్దారులకి మెమోరాండం సమర్పించడం జరుగుతుందన్నారు. కావున అన్ని మండలాలలో అత్యధికంగా ఏపిటిఎఫ్ నాయకులను కార్యకర్తలను ఉపాధ్యాయులను సమీకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, జిల్లా అధ్యక్షులు జి.వెంకటేష్, జిల్లాప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్ తెలియజేశారు.

మానసిక వేదింపులకు గురి చేస్తున్న ప్రవీణ్‌ప్రకాష్ విషయంలో ప్రభుత్వం కట్టడి చేయాలి - యుటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

గత కొన్ని నెలలుగా ప్రవీన్‌ప్రకాష్ ఇన్స్‌పెక్షన్ పేరుతో కేవలం వాట్సాప్‌కాల్ ద్వారా మాత్రమే ఉపాధ్యాయులు పని చేయడం లేదని విద్యార్థుల నోట్ బుక్స్ దిద్దడం లేదని నిందలు మోపుతూ అమరావతికి పుస్తకాలు తసీఉకుని వచ్చి సంజాయిషీ కోరడం వలన ఉపాధ్యాయులు మానసిక ఒత్తిడికి లోనై అనేక మంది అనారోగ్యం పాలవుతూన్నరని యుటిఎఫ్ నేతలు పేర్కొన్నారు. వీటిపై ప్రభుత్వం వెంటనే కలగజేసుకుని ప్రవీణ్‌ప్రకాష్‌ని కట్టడి చేయకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకుంటారని యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు సి.లింగమయ్య, వి.గోవిందరాజులు తెలియజేశారు. అనంతరం గౌరవాధ్యక్షులు ఎస్‌వివి రమణయ్య, సత్యసాయి జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్రలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సహ అధ్యక్షులు ఆర్.రామయ్య చౌదరి, సరళ, జిల్లా కార్యదర్శి ఎన్.హనుమంతరెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ వి.సుబ్బరాయుడు, ఆడిట్ కమిటీ మెంబర్ వై.వెంకట్రామిరెడ్డి, వివిధ మండలాల నుంచి హాజరైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీ మహిళా విభాగం మండల కన్వీనర్‌గా రమాదేవి

శింగనమల, ఆగస్టు 4 ప్రభాతవార్త

వైసీపీ మహిళా విభాగం మండల కన్వీనర్‌గా రమాదేవిని నియమిస్తున్నట్లు సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మ నశ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండల పరిధిలోని బండమీదపల్లి గ్రామానికి చెందిన నీరుగంటి రమాదేవిని, వైసీపీ మహిళా విభాగం మండల కన్వీనర్‌గా నియమించినట్లు తెలిపారు. వైసీపీ మహిళా విభాగంలో చురుకుగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్న రమాదేవిని కన్వీనర్‌గా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఆమె ఎంపిక పట్ల పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

రమాదేవి

అనుమతుల్లేని పురుగుల మందులు అమ్మితే కఠిన చర్యలు
- గుత్తి సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరాముడు

శింగనమల, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అనుమ తుల్లే ని ఎరువులు, విత్తనాలు, పురు గులమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గుత్తి సహా య వ్యవ సాయ సంచాలకులు వెంకట రాముడు హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని నాయిన పల్లి క్రాస్ శ్రీ లక్ష్మి ఆగ్రో ఏజెన్సీని ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా లేసెన్సులు లేకుండా ఎరువులు మ్ముతున్న 59,700 రూపాయల ఎరువులను సీజ్ చేశారు. స్టాక్ రిజిస్ట్రార్ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, ఫారం ఎన్ ప్రకారమే ఎరువుల రిజిస్ట్రార్ ఉండాలని, ఇపిఓఎస్ మిషన్లు అమ్మకాలు జరపాలని, జిఎస్‌టి, లైసెన్సులలో ఉన్న సేల్స్, గోడౌన్స్‌లో మాత్రమే ఉన్న వాటి అమ్మకాలు జరపాలన్నారు. పురుగులు మందులు, ఎరువులు, విత్తనాలకు వేరువేరు బిల్లు బుక్కులు ఉం డాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్, గుత్తి డివిజన్ ఫర్టిలైజర్ హబ్ మేనేజర్ కృష్ణ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

సత్యసాయి వాటర్ సప్లై కార్మికుల సమస్యలను పరిష్కరించండి
- ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌పిని కోరిన వైసీపీ ట్రేడ్‌యూనియన్ నేతలు

అనంతపురం సిటీ, ఆగస్టు 4 ప్రభాతవార్త

సత్యసాయి వాటర్‌సప్లై కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఆర్‌డబ్ల్యూఎస్ఎస్‌పిని కలిసి వినతిపత్రం అందించారు. వాటర్‌వర్క్స్ సిబ్బందితో కలిసి ఎస్‌పిని కలిసిన నాయకులు మూడు నెలల వేతన బకాయి లు, ఉద్యోగ భద్రత, ఈపిఎఫ్, గ్రాడ్యుటీలు చెల్లించాలని వివరించారు. ఈపిఎఫ్, ఈఎస్ఐ చెల్లించకపోవడం వల్ల అనారో గ్యాల భారిన పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. సకా లంలో జీతాలురాక పోవడంతో కుటుంబ పోషణకు కూడా ఇబ్బందులు పడుతున్నామని వారి దృష్టికి తీసుకెళ్లారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్ర మంలో వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కెవి. రమణ, జిల్లా అధ్యక్షులు కొర్రపాడు హుస్సేన్‌పీరా, వర్కర్స్ యూనియన్ నేతలు గోవిందు, జగదీశ్వర్‌రెడ్డి, రాజారెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పికి వినతిపత్రం అందిస్తున్న వైసీపీ ట్రేడ్ యూనియన్ నేతలు

గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు
రుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

అనంతపురం రూరల్,ఆగస్టు04ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీలోని ప్రజలు ఎవరు నీటీ సమస్యతో ఇబ్బందులు పడకుడదనే ఉద్యశ్యంతో తగు చర్యలు తీసుకుంటున్నమని సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ తెలిపారు. రుద్రంపేట పంచాయితీలో నీటీ సమస్య పరిష్కరం కోసం నూతన బోరును శుక్రవారం వేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య ఎక్కడా రాకుండ చూడాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశి ంచడంతో ఆయన ఆదేశాల మేరకు రుద్రంపేటలోని బ్రిడ్జ్ సమీపంలో నూతనంగా బోరును వేయించి పంచాయితీలోని ప్రజలకు నీటీ సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నరసింహరెడ్డి, వైకాపా నాయకుడు వెంకటరామిరెడ్డి, వడ్డే సుధాకర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బోరును వేయిస్తున్న సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

రైతులకు 80శాతం రాయితీతో ప్రత్యామ్నాయ పంట విత్తనాలను అందిస్తాం - ఏడిఏ రవి,ఏఓ శశికళ

అనంతపురం రూరల్, ఆగస్టు 04 ప్రభాతవార్త:

అనంత డివిజన్ పరిధీలోని పంటలు సాగుచేయాని రైతులకు ప్రభుత్వం అందించే 80 శాతం రాయితీ ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ఆర్‌బికేలో త్వరలో అందేబాటులో ఉంచి వాటీని రైతులకు అందిస్తామని ఏడిఏ రవి,ఏఓ శశికళ తెలి పారు. శుక్రవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి పంచాయి తీలోని ఆర్‌బికేలో గ్రామ సర్పంచ్ గార్లదిన్నె క్రిష్ణయ్య అధ్యక్షతన అధికారులు గ్రామ స్థాయి వ్యవసాయ సలహ మండలి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఏడిఏ రవి ముఖ్య అతిధిగా హజరై మాట్లాడుతూ వర్షభావ పరిస్థితుల వలన చాలా మంది రైతులు పంటలు సాగు చేయడం లేదని అటు వంటీ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం రాయితీతో ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ఆర్‌బికేల ద్వారా అందించడం కోసం కృషి చేయడం జరుగుతుందని త్వరలో ప్రత్యామ్నాయ విత్తనాలను ఆర్‌బికేల్లో అందు బాటులో ఉంచి వాటీని రైతులందరికి అందిస్తామన్నారు.అలాగే పిఎం కీసాన్, రైతు భరోసా,సిసిఆర్‌సి కార్డు, పంట యాజమాన్య పద్ధతుల గురించి తెలియ జేశారు,ఆర్‌బికే ద్వారా రైతులకు ఎరువులు,విత్తనాలు,సరఫరా చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు ఆలేఖ్య,ప్రసాద్, విఎస్ఎ కిషోర్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏడీఏ రవి.

ఎపి ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

ఎపి ఎమ్మార్పిఎస్ ప్రధాన కార్యదర్శి కుంటిమద్దిఓబులేసు, ఎపి ఎమ్మార్పి ఎస్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు రాచేపల్లి రామాంజిన ేయులు అధ్యక్షతన రాష్ట్ర అధ్య క్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు పిలుపు మేరకు శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక న్యాయం జరగాలంటే 341 ఆర్టికల్ రాజ్యాంగ సవరణ ద్వారా పార్లమెంట్‌లో చట్టం చేయవచ్చు అని ఉషామెహర కమిషన్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నివేదిక సమర్పించిన ఆధారంగానే బిజెపి ప్రభుత్వం ప్రస్తుత వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మాదిగ రెల్లి, కార్పోరేషన్‌లకు నిధులు కేటాయించి అలాగే, వైఎస్ఆర్ హయాంలో చేపట్టిన భూ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ప్రతి కుటుంబానికి 3 ఎ కరాలు భూ పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి, జిల్లా ప్రదాన కార్యదర్శి ఎం.నాగరాజు, కార్యదర్శి పసలూరు పెద్దన్న, నరసింహులు, రాప్తాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదిశేషు తదితరులు ఉన్నారు.

డిఆర్‌ఓకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తల్లిబిడ్డలకు వరం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ

అనంతపురం సిటీ, ఆగస్టు 4 ప్రభాతవార్త

తల్లి బిడ్డలకు వరంగా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం నిలుస్తోందని వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు, కార్పోరేటర్ సైఫుల్లా బేగ్ పేర్కొన్నారు. నగరంలోని 29వ డివిజన్ పరిధిలోని సాయినగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ క

ప్రజా రంజక పాలన చూసి ఓర్వలేక పోతున్న చంద్రబాబు

అభివృద్ధి ఏంటో చేసి చూపించాం - వివక్షతకు తావు లేకుండా సంక్షేమ పథకాలు

- జీర్ణించుకోలేని చంద్రబాబు పచ్చి అపద్దాలు - ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి, ఆగస్టు 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజా రంజక పాలన చూసి చంద్రబాబునాయుడు ఓర్వలేక పోతున్నారని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ప్రజా యాత్ర నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా ఎమ్మెల్యే డా.పివి. సిద్దారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైకాపా అధికారం చేపట్టిన తర్వాత వివక్షతకు తావు లేకుండా పార్టీలు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గంలో 206 రోజుల పాటు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ కరపత్రికలను అందజేశావ ఎన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించామన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయం, ఆర్‌బి కె కేంద్రాలు, హెల్త్ క్లీనిక్‌లను నిర్మించామన్నారు. వార్డు/గ్రామ సచివాలయ వ్యవస్థలను తీసుకొచ్చి నేరుగా లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 150 గ్రామాలకు రహదారులను నిర్మించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు రాష్ట్రానికి ఒక మంచి పనైనా చేశారా అని ప్రశ్నించారు. ప్రజా రంజక పాలన చూసి ఓర్వలేని చంద్రబాబు ఇష్టానుసారంగా ఆరోపణలు గుప్పిస్తున్నారని దుయ్య బట్టారు. గత ప్రభుత్వ హయాంలో లబ్దిదారులను పీక్కు తిన్నారని ఆరోపించారు. వైకాపా సర్కారు మాత్రం ఎటువంటి సిఫార్సులు లేకుండా, అర్హత ఉంటే చాలు నేరుగా సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని తెలిపారు. అనవసరమైన ఆరోపణలు చేస్తూ చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారం వైకాపా పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే చేపట్టిన ప్రజా యాత్రలో వైకాపా నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నజిమున్నీసా సాధిక్, కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గజమాలతో ఎమ్మెల్యేను సత్కరిస్తున్న వైకాపా నాయకులు

దైవంతో సమానంగా నిలుస్తున్న జగన్మోహన్‌రెడ్డి

- వంకరాజుకాల్వ గడప గడపకు మన ప్రభుత్వంలో వైవీఆర్, బోయ గిరిజమ్మ

పామిడి, ఆగస్టు 04 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నివార్గల ప్రజల ఆర్థికాభివద్ధిని సాధించేందుకు చేయూత నందిస్తూ దైవంతో సమానంగా నిలుస్తున్నారని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ పేరొక్కొన్నారు. మండల పరిధి లోని వంకరాజు కాల్వ గ్రామంలో శుక్రవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, జడ్పీ చైర్‌ప ర్సన్ బోయ గిరిజమ్మ అధికారులు, వైసీపీ సీనియర్ నాయకులు తలారి నరశింహ ప్రతి ఇంటికి ప్రభుత్వం అదిస్తున్న పథకాలను వివరిస్తూ ముద్రించిన బ్రోచర్లను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న మాట తప్పడు మడమ తిప్పడని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నవరత్నాలను వందశాతం నెరవేర్చిన ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేయటంలో తండ్రి వైఎస్ఆర్‌ను మించిన తనయుడిగా గుర్తింపు పొందిన జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని వెల్లడించారు. అంతకు ముందు ఎమ్మెల్యే వై. వెంకట్రా మిరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మకి ఘన స్వాగ తం పలికిన వైసీపీ శ్రేణులు వారిని సన్మానించారు. ఈకార్యక్రమంలో వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతీరెడ్డి, ఎం పిపి భోగాతి మురళీమోహన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధు సూదన్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి. ఎంపిడిఓ ప్రభాకర్ నాయక్, ఆర్ఐ క్రాంతికుమార్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఏపీసీపీడీసీఎల్ ఏఈ మధుసూదన్, సోరకాయల పేట, అనుంపల్లి సర్పంచులు నాగేశ్వర్‌రెడ్డి, నారాయణస్వామి, నాయకులు జానకి రామిరెడ్డి, చుక్క లూరు రామకృష్ణారెడ్డి, జోజోడే కుమార్, చుక్కలూరు దిలీప్‌రెడ్డి, హరి నాథ్‌రెడ్డి, పార్వ తీశ్వర్‌రెడ్డి, పి.కొత్తపల్లి ఎం.ఎంహెచ్. అనీల్‌కుమార్‌రెడ్డి, బిబిఎస్ ఆసీఫ్, మిడుతూరు రామచంద్ర, రెక్కల చంద్రశేఖర్‌రెడ్డి, ఉమేష్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సచవాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న వైవీఆర్, బోయ గిరిజమ్మ

గ్రామీణుల చెంతకే సచివాలయ సేవలు

- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు - రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఆగస్టు 4 ప్రభాతవార్త

సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా గ్రామీనుల చెంతకే వెళ్లి ప్రభుత్వ సేవలు అందిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తరిమెల గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం నిదనవాడ గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, సలకం చెరువులో రైతు భరోసా కేంద్రం, పెరవలిలో గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రం, బండమీద పల్లిలో డా.వైఎస్ఆర్ విలేజ్ క్లీనిక్‌ను రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో సచవాలయ వ్యవస్థ ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, సచివాలయం ఏర్పాటు ద్వారా ఇంటి ముంగిటకే పాలన అందిస్తూ అవినీతి, వివక్షతకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరుతున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థతో ప్రపంచంలోనే ఏపికి ప్రత్యేకత వచ్చిందన్నారు. గ్రామీణ ప్రజలు వైద్య చికిత్సలకు ఊరి దాటి వెళ్లకుండా ఉన్న ఊరులోనే చికిత్స అందించేందుకు వైఎస్ఆర్ గ్రామీణ హెల్త్ క్లీనిక్ ఏర్పాటు చేశామన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు నిధులకు వెనుకాడకుండా సంపూర్ణ ఆరోగ్యం అందిస్తున్నారు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అనేక లాభాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, తరిమెల రంగారెడ్డి, జడ్పి టిసి కంచిరెడ్డిసుధ, ఎంపిపి యోగేశ్వరి, తరిమెల భాస్కర్‌రెడ్డి, బాలరెడ్డి, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, చెన్నకేశవులు, నిదనవాడ సర్పంచు శ్యామలమ్మ, ఎంపి టిసి సునీత, ఏఓ అన్వేష్‌కుమార్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

వైకాపా నేతలతో ఆలూరు సాంబశివారెడ్డి

ఓటరు నమోదు సర్వే ప్రక్రియ పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- సమీక్షా సమావేశంలో ఆర్డీఓ మధుసూధన్ హెచ్చరిక

అనంతపురం, ఆగస్టు04 ప్రభాతవార్త

ఓటరు నమోదు సర్వే ప్రక్రియ పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని బూత్ స్థాయి అధికారులకు అనంతపురం ఆర్డీఓ మధుసూధన్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలోని నూతన కౌన్సిల్ సమావేశపు హాలులో అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 268 మంది బూత్ స్థాయి అధికారులు(బిఎల్ఓ)తో విడతలవారీగా సమావేశం ఏర్పాటు చేసి వారి పనితీరుపై సమీక్షించడంతో పాటు అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సమావేశానికి అనంతపురం ఎన్నికల డిప్యూటి తహశీల్దార్ దివాకర్‌రావు అధ్యత వహించగా ఎన్నికల నమోదు అధికారి (ఆర్డీఓ)తో పాటు నియోజకవర్గ సహాయ అధికారులైన శ్రీధర్, విశ్వనాథ్(తహశీల్దార్లు),భాగ్య లక్ష్మి(నగరపాలక సంస్థ కమిషనర్), రమణారెడ్డి (అసిస్టెంట్ కమిషనర్)లు పాల్గొన్నారు. బిఎల్ఓలు వారికి కేటాయించిన ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఓటరు ప్రక్రియ సర్వే పక్కాగా చేపట్టాలన్నారు. ప్రస్తుత ఓటరు జాబితా ప్రకారం ఇంటింటికి వెళ్లి పరిశీలించడం, కొత్త ఓటరు నమోదు, మృతి చెందువుంటే తొలగింపు, వివాహాలు చేసుకుని వచ్చిన వారికి చేర్పులు, పోయిన వారివి తొలగింపు, ఇతర ప్రాంతాలకు నివాసాలు మార్పు చేసుకుని వుంటే వారి వివరాలు తదితరంలు పక్కాగా నివేదిక తయారు చేసి ఈ నెల 21లోపు అందజేయాలన్నారు. వారానికి ఒకసారి నిర్వహించే ఈ సమీక్షాసమావేశానికి పూర్తిస్థాయి సర్వే నివేదికతో బిఎల్ఓలు హాజరుకావాలని ఆర్డీఓ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈ ఇంటింటి సర్వే ప్రక్రియ నిర్లక్ష్యం చేయకుండా పకడ్బందీగా చేపట్టాలని లేకుంటే శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా సహాయ ఎన్నికల నమోదు అధికారులు వారికి కేటాయించిన బిఎల్ఓల పనితీరును పర్యవేక్షిస్తూ ఓటరు సర్వే ప్రక్రియను సకాలంలో ఎలాంటి వివాదాలకు, అనుమానాలకు తావివ్వకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో సర్వే పట్ల నిర్లక్ష్యం వహించే బిఎల్ఓలను ఒక్కొక్కరితో మాట్లాడి కారణాలు అడిగి తెలుసుకోవడంతో పాటు, నిర్లక్ష్యం విడనాడి త్వరితగతిన సకాలంలో పూర్తి చేయాలని ప్రత్యేకంగా హెచ్చరించారు.

బూత్‌స్థాయి అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న ఆర్డీఓ మధుసూధన్, హాజరైన బూత్‌స్తాయి అధికారులు

ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలి

- లిఖిత, పామిడి వీరాంజనేయులును ఆదేశించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

పామిడి, ఆగస్టు 04 ప్రభాతవార్త

ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తూనే ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలని ముఖ్యమంత్రి జగనోమ్మహన్‌రెడ్డి సహకార బ్యాంకుల చైర్మెన్లను ఆదేశించారు. విజయవాడ ఏ కన్వెన్షన్ నందు శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు వజ్రోత్సవ వేడుకలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హాజర య్యారు. ఈమేరకు ఏడిసిసిబి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిను కలిసి జ్ఞాపికను అందజేసి సన్మాని ంచారు. ఏడిసిసి బ్యాంకులో అమలు అవుతున్న ప్రభుత్వ పథకాలు.. ఖాతాదారులకు అందుతున్న సేవలపై ముఖ్యమంత్రి జగనోమ్మహన్‌రెడ్డి చైర్మెన్ లిఖితను అడిగి తెలుసుకున్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తూ బ్యాంకు పురోగాభివృద్ధికి కృషి చేస్తూ ఉత్తమ చైర్‌పర్సన్‌గా గుర్తింపును పొందాలని లిఖితకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సాధి స్తున్న ప్రగతిపై విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలకు తెలియజేయాలని తద్వార వారంతా మనకు అండగా ఉంటూ రాబోవు ఎన్నికల్లో తిరిగి అధికారాన్ని అందిస్తారని ఆదిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావం నుండి మీకు విధేయు లుగా ఉంటున్నామని మమ్మల్ని గుర్తించి నాకు ఏడిసిసి బ్యాంకు చైర్మెన్‌గా అవకాశం కల్పించి పదవీ కాలం ముగిసిన అనంతరం నా కుమార్తె లిఖితకు ఏడిసిసి బ్యాంకు చైర్మెన్‌గా నియమిచంటం పట్ల మీకు జీవితాంతం రుణపడి ఉంటామంటూ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజ నేయులు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఇదేక్రమంలో బ్యాంకు పురోగాభివృద్ధికి పాటుప డుతూనే రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలిపించి మిమ్మల్ని తిరిగి ముఖ్యమంత్రిగా చేయటమే మాలక్ష్య మని జగన్మోన్‌రెడ్డికి తెలియజేసినట్లు పామిడి వీరాంజనేయులు వెల్లడించారు.

.సహకార బ్యాంకు వజ్రోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రికి జ్ఞాపికను అందిస్తున్న లిఖిత, పామిడి వీరా

బ్యాంకులో అందిస్తున్న సేవలను ముఖ్యమంత్రికి వివరిస్తున్న లిఖిత

పెద్దిరెడ్డి అండతో పేట్రేగిన వైసీపీ గూండాలు - మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ధ్వజం

అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ గూండాలు చంద్రాబునాయుడుపై దాడులకు తెగబడుతున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. అంగల్లు, పుంగనూరుల్లో శుక్రవారం మంత్రి పెద్దిరెడ్డి పథకం ప్రకారం దాడులు చేయించారని ఆరోపించారు. జెడ్‌ప్లస్ రక్షణ ఉన్న చంద్రబాబుపై దాడికి తెగించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అధికారంలో ఉన్న వారే భౌతిక దాడులు చేస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్నారన్నారు. శుక్రవారం నాటి ఘటనలకు సీఎం జగన్‌రెడ్డి సిగ్గుపడాలన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రాజకీయాలకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అతని జాగీరు కాదని కాలవ హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేత పర్యటన లకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను విస్మరించిన జగన్ ప్రభుత్వంపై కేంద్రం దృష్టి పెట్టాలన్నారు. ప్రజాస్వామ్య వాదులందరూ వైసీపీ అరాచకాలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

కాలవ శ్రీనివాసులు

నవరత్నాలతో ప్రజల జీవితాల్లో వెలుగు

- గడపగడపకు మన ప్రభుత్వంలో దీపిక

వృద్ధుని పలకరిస్తున్న వైసిపి ఇన్‌చార్జ్ దీపిక

హిందూపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండలంలోని కొటిపి చెంచెన పల్లిలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని నిర్వహించారు. వైసిపి ఇన్‌చార్జ్ దీపికావేణు ఇంటింటికి వెళ్లి ప్ర భుత్వ పథకాలతో రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. మీ ఇంటికి అర్హత వున్న వారికి ఏఏ పథకాలు వచ్చాయని ఆరా తీశారు. అదేవిధంగా ప్రతి ఇంటికి చీరె, పసుముకుంకుమ అందచేశారు. పలు చోట్ల ఫిర్యాదులు రావడంతో అక్కడే వున్న అధికారులతో ఆమె మాట్లాడి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక 12వవార్డు టిడిపి మెంబర్ సౌభాగ్యమ్మతో పాటు పలువురు వైసిపిలో చేరారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి హనుమంతరెడ్డి, శ్రీరామిరెడ్డి, బసిరెడ్డి, కౌన్సిలర్లు మారుతిరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి పిరికిపంద చర్య

- మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, ఆగస్టు 04, ప్రభాతవార్త

సాగునీటి ప్రాజెక్టులపై యుద్ధభేరి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న యాత్రలో భాగంగఆ పుంగనూరులో వైసిపి నాయకులు బాబు కాన్వాయ్‌పై దాడి చేయడం పిరికిపంద చర్యగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ మూడురోజులుగా సాగునీటి ప్రాజెక్టులలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న తీరును జీర్ణించుకోలేని మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి తన అనుచరులతో దాడికి దిగడం దుర్మార్గమన్నారు. పుంగనూరు పెద్దిరెడ్డి జాగీరు కాదని, టిడిపి కార్యకర్తలు తిరగబడితే ఒక్కరు కూడా మిగలరన్నారు. చరిత్రలో ఎంతో మంది రారాజులే మట్టికరిసారని, ఈ చర్యకు పెద్ది రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలకు ఎవరు పాల్పడినా మంచిది కాదని హితవు పలికారు.

పింగళి వెంకయ్య పేరు మీద నూతన జాతీయ పథకాన్ని అమలు చేయాలి

అనంతపురం,

ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో

స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య పేరు మీద పట్టణ, నగర ప్రాంతాల్లోని ప్రజలకి ఉపాధి కల్పన కొరకు ఒక నూతన జాతీయ పథకాన్ని అమలు చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య లోక్‌సభలో ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశ పెట్టారు.

ఎంపి తలారి రంగయ్య

ఉత్కంఠ భరితంగ స్కూల్ క్రికెట్ పోటీలు

అనంతపురం, ఆగస్టు 4,ప్రభాతవార్త: అనంతపురం స్పోర్ట్స్ విలేజ్‌లో జరిగిన సెమీ ఫైనల్ పోటీలలో రాధా స్కూల్ మరియు సెంయిట్ విన్సెంట్ డిపాల్ స్కూల్‌లు గెలుపొంది ఫైనల్స్‌కు చేరాయి. మొదటి సెమీఫైనల్ మ్యాచ్‌లో టాస్ టెలిచి మొదటా బ్యాటింగ్ చేసిని సెంయింట్ డిపాల్ స్కూల్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో నాటుగు వికెట్లు కోల్పోయి 110 పరుగులు చేశారు.తరువాత బ్యాటింగ్ చేసిన రాజేంద్ర స్కూల్ 12 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 101 పరుగులు చేశారు.విన్సెంట్ డిపాల్ స్కూల్ 9 పరుగుల తేడాతో గెలచి ఫైనల్‌కు చేరింది.రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో రాధ స్కూల్ మరియు స్పూర్తి స్కూల్ మద్య మ్యాచ్ జరిగింది.టాస్ గెలచి మొదట బ్యాటింగ్ చేసిన స్పూర్తి స్కూల్ 62 పరుగులకు ఆల్ ఆవుట్ అయింది .తరువాత బ్యాటింగ్ చేసిన రాధ స్కూల్ 7 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి గెలచింది.దీంతో రాధా స్కూల్ ఫైనల్‌కు చేరింది.ఫైనల్ మ్యాచ్‌లో రాధా స్కూల్ మరియు విన్సెంట్ డిపాల్ స్కూల్ తలపడతాయని కోచ్‌లు ప్రవీణ్,బిందు,మధు తెలిపారు.

కోచ్‌లు అభినందిస్తున్న దృశ్యం

ఏడిసిఏ అండర్-15 బాలికల జట్టు ఎంపిక

- ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి

అనంతపురం, ఆగస్టు 4,ప్రభాతవార్త: ఏసిఏ సౌత్ జోన్ అండర్- 15 ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్‌లో పాలొనే ఏడిసిఏ అండర్-15 బాలికల జట్టును ఎంపిక చేశారు .ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి,ఏసిఏ సౌత్ జోన్ హెడ్ కోచ్ పి.మధు సూదన్ రెడ్డి, ఏడిసిఏ మహిళా కోచ్ పి.శర్మాస్ వలి,ఏవిఎస్ కోచ్‌లు ఆర్,కుమార్, బిందుమాధవి తదితరులు పాల్గొన్నారు. ఏసిఏ ఉమెన్స్ క్రికెట్‌ను అభివృద్ధి చేస్తుందని మరియు ఫస్ట్ టి-20 లీగ్‌ని నిర్వహిస్తోందని,అందుచేత సౌక ర్యలను సద్వినియోగం చేసుకోని మంచి ప్రదర్శన ఇవ్వలని మధుసూ దన్‌రెడ్డి వివరించారు.ఎంపికైన అండర్-15 బాలికల జట్టు కె.గౌత మి కెప్టన్,బి.నందిని వైస్ కెప్టన్,బి.చాయశ్రీ,తాజు దీపిక,కార్తీక,పి.సమన్య తేజ్,నిత్యారెడ్డి,పి.రోష్ణ నర,హారిస్ రెడ్డి,విసి.రివ్యా, వై.శారధ, బి.హిమ వర్షిణి,ఎస్.అంజుమ్,జి,ఎస్.తేజశ్రీ,వి.కీర్తనలను ఎంపిక చేశారు.కోచ్‌గా శర్మాస్ వలి,మేనేజర్‌గా ఎస్.బిందుమాదవిలు అని తెలిపారు.

అండర్-15 బాలికల జట్టు

తాను మరణిస్తూ మరో నలుగురికి ప్రాణం పోసిన జగదీష్

బుక్కరాయసముద్రం ఆగష్టు 4 ప్రభాతవార్త

తాను మరణిస్తూ మరో నలుగురికి ప్రాణం పోసిన బోయ జగదీష్ వివరాల్లోకి వెళ్లితే బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని హైస్కూల్ కొట్టాల్లో నివసించు బోయ నరసింహులు తల్లి జయలక్ష్మి,కుమారుడు జగదీష్ ఇతను బేల్దారి పని చేసుకుంటు జీవనం సాగించేవారు గత రెండు రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్ జరగడంతో తలకు బలమైన గాయాలైయి మెదడు లోకి రక్తం చేరడంతో జగదీష్ కోమాలోకి వెళ్లిపోయి బ్రెయిన్ డెత్ తో సవేరా ఆసుపత్రిలో శుక్రవారం మృతి చెందారు.ఇతనికి భార్య రోజ తోపాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. జగదీష్ కుటుంబ సభ్యులు అవయవాలు దానం చేయడానికి ముందు కొచ్చారు.ఏపీ జీవన్ దాన్ ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో అవయదానం ఊపిరితిత్తులు హైదరాబాద్,లివర్ విశాఖపట్నం తరలించి,ఒక కిడ్నీ అనంతపురం కిమ్స్ సవేరాలోనే మరో కిడ్నీ కర్నూలు కు తరలించారు, బోయ జగదీష్ త్యాగంతో మరోనలుగురికి జీవనం జీవితాన్ని ఇచ్చారని కొనియాడారు.మా నుంచి శారీరకంగా దూరమైనా నువ్వు ఇచ్చిన అవయదానంతో వల్ల నలుగురు రూపంలో బ్రతికే ఉన్నావువని కొనియాడి కులుంబ సభ్యలకు అబినందనలు తెలిపారు.

జగదీష్ ఫైల్‌ఫోటో

విలువలతో కూడిన జర్నలిజంతోనే సమాజ శ్రేయస్సు

- జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా - రాష్ట్ర ప్రెస్ అకాడమి ఛైర్మన్ కొమ్మనేని శ్రీనివాసరావు

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 04, ప్రభాతవార్త

విలువలతో కూడిన జర్నలిజంతోనే సమాజ శ్రేయస్సు నెలకొంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమి ఛైర్మన్ కొమ్మనేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం తన పర్యటనలో భాగంగా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు నందు పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, జర్నలిస్టులు వాస్తవాలు మాత్రమే రాయాలని, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా వాస్తవ విరుద్ధంగా కథనాలు ఉండరాదన్నారు. దురదృష్టవశాత్తు నేడు పత్రికారంగం అసత్యప్రచారాలకు వేదికగా మారుతోందని, ఒక వర్గం మీడియా ప్రభుత్వంపై లేనిపోని కథనాలు రాస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి శనివారం రాష్ట్రంలోని జర్నలిస్టుల కోసం ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించి జర్నలిస్టుల కోసం ఉదయం 08:00 గంటల నుండి 10:00 గంటల వరకు శిక్షణ తరగతులు చేపట్టడం జరుగుతుందన్నారు. గత 16 వారాలుగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలియజేశారు. అలాగే జర్నలిస్టుల తమ వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవడం కోసం పుస్తకాలు రాయడం నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా శ్రీసత్యసాయిజిల్లా ఏర్పాటు అనంతరం శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రభుత్వానికి అన్ని విధాల తోడ్పాటు అందించడం హర్షనీయమన్నారు. అలాగే జగనన్న గోరుముద్దకు అనుబంధంగా రాగిజావ పంపిణీకి ముందుకు వచ్చిన ట్రస్ట్ సభ్యులకు ఆయన కృత జ్ఞతలు తెలియజేశారు. అనంతరం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై విలేకరులు అడిగిన ప్రశ్నలక